ఐదు దుకాణాలు, ఒక ఇల్లు సీజ్

శ్రీకాకుళం-నవభూమి పన్ను బకాయి లు చెల్లించని వారిపై నగరపాలక సంస్థ అధికారులు కొరఢా ఝుళిపించారు. కా ర్పొరేషన్ పరిధిలోని దుకాణాలు, ఇళ్ల స్థలాలకు గాను గడి చిన కొన్నేళ్లుగా పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో కమిషనర్ పీవీవీ ప్రసాదరావు ఆదేశాల మేరకు గురువారం ఆర్ఐ ఉమామహేశ్వరరావు, రెవెన్యూ అధికారులు దుకాణాలతో పాటు, ఇంటికి తాళాలు వేసి సీజ్ చేశారు. చాపురం పంచాయతీలో నామానం బా సుకి చెందిన దుకాణం ఐదేళ్లకు గాను రూ.4.50 లక్షలు, నగరంలోని దండివీధిలోని ఓ మెకానిక్ షాపునకు ఐదేళ్లకు లక్ష రూపాయలు, కొన్నావీధిలో ఓ ఇంటికి ఏడేళ్లకు రూ.60 వేలు, చిత్రంజన్‌వీధిలోని ఎన్నేటి కృష్ణారావుకి చెందిన దుకాణానికి రూ.3.15 లక్షలు, మరో రెండు దుకాణాలు పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉంది. అయితే పన్ను బకాయిలు చెల్లించమని నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించక పోవడంతో ఆర్ఐ ఉమామహేశ్వరరావు రెవెన్యూ సిబ్బందితో కలిసి బకాయి చెల్లించని దుకాణాలకు, ఓ ఇంటికి తాళాలు వేసి సీజ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ పీవీవీ ప్రసాదరావు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా పన్ను బకాయిలు చెల్లించని వారికి నోటీసులిచ్చా మని స్పందించకపోవడంతో సీజ్ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి బకాయిలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు.

మామకు తగ్గ కోడలు ఈ యువ ఎమ్మెల్యే

◆ ప్రజల సమస్యలను నిత్యం అసెంబ్లీలో వినిపించడంలో దిట్ట ◆ మామ పల్లె రఘునాథ్ రెడ్డికి మిన్నగా అసెంబ్లీలో మాటల్లోనే కాకుండా క్రీడల్లో ప్రతిభ చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

◆ 15 రోజులు సాగిన శాసనసభ సమావేశాల్లో 15 ప్రశ్నలను ప్రస్తావించిన ఎమ్మెల్యే ◆ అటు అసెంబ్లీలో అద్భుత ప్రసంగం...ఇటు క్రీడల్లో అద్భుతంగా రాణింపు

అనంతపురం బ్యూరో మార్చి 21 నవభూమి :మామకు తగ్గ కోడలు అనిపించుకున్నారు ఈ యువ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలపై అను నిత్యం అసెంబ్లీలో తన ప్రసంగంతో వినిపిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే పల్లె సింధూర అత్యంత సక్సెస్ అయ్యారు. ఫిబ్రవరి 24న ప్రారంభమైన శాసనసభ సమావేశాలు మార్చి 20 వరకు కొనసాగాయి .సుమారు 15 రోజులపాటు కొనసాగిన ఈ శాసనసభ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుమారు 15 ప్రశ్నలను వివిధ రకాల నియోజవర్గ సమస్యలపై నే కాకుండా ఇతర ఎంతో ముఖ్యమైన సమస్యలను కూడా అసెంబ్లీలో ప్రస్తావించారు. తన వాక్చాతుర్యంతో ఎంతో మధురమైన గొంతుకతో నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో అందరినీ అబ్బురు పరిచారు. మహా రాజకీయ ఉద్దండులను కూడా ఆశ్చర్యపరిచారు.అసెంబ్లీలోనే కాకుండా శాసనసభ్యులకు మూడు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించి ప్రముఖుల ప్రశంసలందుకున్నారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.గతంలో నల్లమాడ, ఆ తర్వాత ఏర్పాటు అయిన పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో ఎవరు కూడా ఈ విధంగా అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవు. అయితే ఈ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దీటుగా కొంత వరకు ఆమె మామ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ప్రభుత్వ విప్ గా ,ఎమ్మెల్సీ గా , మంత్రిగా ,ప్రభుత్వ చీఫ్ విప్ గా పనిచేసిన కాలంలో నియోజకవర్గ సమస్యలపైన ,ఇతర సమస్యలపై అసెంబ్లీలో పెద్ద గళం వినిపించేవారు. ఆ తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎవరు ఈ స్థాయిలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కొంత వెనుకబడి ఉన్నారని కూడా చెప్పవచ్చు. ప్రస్తుతం అసెంబ్లీలో నిత్యం ప్రజల సమస్యలపై గళం విప్పుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన మామకు తగ్గ కోడలు దొరికిందని పుట్టపర్తి నియోజకవర్గంలోనే కాకుండా ఎక్కడ చూసినా ప్రజల్లో ఇది హాట్ టాపిక్ చర్చ గా మారింది. పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో తన మాటలతోనే కాకుండా శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం నిర్వహించిన మూడు రోజుల క్రీడా పోటీల్లో కూడా తన అద్భుత ఆటతీరుతో అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.ఎంతో ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికి హంగు అర్భటాలకు ఏ మాత్రం వెళ్లకుండా సాధారణ జీవితం గడిపారు పల్లె సింధూర రెడ్డి కుటుంబం . పల్లె సింధూర తండ్రి శంకర్ రెడ్డి కేరళా డిజిపిగా పనిచేసినప్పటికి అన్ని హోదాలు పక్కన బెట్టి ఇవి ఏ మాత్రం పట్టించుకోకుండా చదువులోనూ రాణిస్తూ పల్లె సింధూర రెడ్డి గోల్డ్ మెడల్ సాధించి జీవితంలో అక్కడ సక్సెస్ అయ్యారు. వివాహ జీవితంలో కూడా అందుకు తగ్గట్టుగా కోట్ల ఆస్తికి అధిపతి ,14 విద్యా సంస్థలను స్థాపించి అటు విద్యావేత్త ,ఇటు రాజకీయ వేత్త అయిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఏకైక సంతానమైన అమెరికాలో ఉద్యోగం లో స్థిరపడిన పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో పల్లె సింధూర రెడ్డి వివాహం మధుర ఘట్టంగా నిలిచింది. ఇక ఇక్కడి నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజలతో మమేకమై పాలనలోనే కాకుండా అన్ని రంగాల్లో తన వంతు రాణిస్తూ రాణిస్తున్నారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. 15 రోజులపాటు సాగిన శాసనసభ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుమారు 15 అత్యంత ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమే కాకుండా శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం మూడు రోజులు నిర్వహించిన క్రీడా పోటీల్లో కూడా అత్యంత ప్రతిభను కనబరిచి విజయం సాధించారు. మామ పల్లె రఘునాథ్ రెడ్డి కి తగ్గ కోడలు అని నిరూపించుకున్నావ్ అని స్వయంగా రాజకీయ ప్రముఖులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశంసలు అందుకున్నారు.అందుకు ముఖ్య కారణాలు చాలా ఉన్నాయని చెప్పుకోవచ్చు. అసెంబ్లీలో యువ ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన మరుక్షణం నుంచి తన పదునైన మాటలతో తియ్యటి గొంతుకతో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఫిబ్రవరి 24న అసెంబ్లీ ప్రారంభముగా 28న బడ్జెట్ ప్రవేశపెట్టారు. మార్చి 3న జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజలకు అనుకూలంగా ప్రజా రంజాక బడ్జెట్ ఎంతో అద్భుతంగా ఉందని ప్రసంగించారు. అదే రోజు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.మార్చ్ 5న పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులు రెండు రిజర్వాయర్లు నీళ్లు ఎప్పుడు ఇస్తారు ? ఆ పనులు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో అసెంబ్లీలో ప్రస్తావించారు.అదే రోజు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారితో ఎమ్మెల్యేలకు నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి చేయాలని సర్వీసులు నడపాలని ప్రత్యేకంగా కోరారు అదేవిధంగా ఒక పట్నం డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు అంతేకాకుండా పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి నారా లోకేష్ గారిని ప్రత్యేకంగా కోరారు. మార్చ్ 6న : రాష్ట్రంలో అతి ప్రధాన సమస్య వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మార్చ్ 7: న బీసీ సంక్షేమ వస్తి గృహాల్లో మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు .బుక్కపట్నం జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహా నిర్మాణం కోసం రూ.3కోట్లు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ కి బీసీ నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా జిల్లా కేంద్రంలో ఉచిత శిక్షణ ఇప్పించాలని అసెంబ్లీలో కోరారు.మార్చ్ 10: నూతనంగా ఏర్పాటైన సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంతో పాటు శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించారు.మార్చ్ :11నాడు నేడు కింద అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాలను తిరిగి ప్రారంభించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే. మార్చ్ 11:అదేవిధంగా 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ ఎప్పుడు చేస్తారు రైతులకు పరిహారం ఎప్పట్లోగా చెల్లిస్తారు. చెరువులకు నీళ్లు ఇవ్వడానికి డిస్ట్రిబ్యూటరీ సెక్షన్ ఏర్పాటుకు

డిపిఆర్ తయారు చేశారా అని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే. మార్చ్ 11: పుట్టపర్తి నియోజకవర్గంలో కాకుండా సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా శాశ్వత అంగన్వాడి భవనాలను ప్రభుత్వం సకాలంలో నిర్మించాలని అసెంబ్లీ ద్వారా ప్రస్తావించిన ఎమ్మెల్యే.మార్చ్ 12ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన రైతులకు 10 ఎకరాల వరకు సబ్సిడీ వర్తించేలా ప్రత్యేక జీవో ఇవ్వాలని, అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 100% రాయితీతో డ్రిప్పు స్ప్రింకర్లు మిగతా రైతులకు 90 శాతం రాయితీతో అందించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించారు. మార్చ్ 13:పుట్టపర్తి మున్సిపాలిటీలో అర్ధాంతరంగా ఆగిపోయిన టిడ్కో ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే. వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన 8 64 గృహాలను తిరిగి నిర్మించేలా ప్రభుత్వం రీటెండర్లు పిలవాలని గట్టిగా ప్రస్తావించిన ఎమ్మెల్యే.మార్చ్ :18 ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే అవకాశాలు ఉన్నాయా అదేవిధంగా పార్ట్ టైం టీచర్స్ కు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చే అవకాశం ఉందా అంతేకాకుండా ఈ పాఠశాలలో పనిచేస్తున్న వారికి 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పదవీ విరమణ వయస్సు పెంచే అవకాశం ఏమైనా ఉందా అని అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మార్చ్ 18 : విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మహిళా ఎమ్మెల్యేలు టీం లో పల్లె సింధూర రెడ్డి సభ్యురాలుగా ఉన్న జట్టు విజయం సాధించారు. ఆ తర్వాత పురుషుల జట్టు కెప్టెన్ గా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు మహిళల జట్టు కెప్టెన్ గా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జట్టు టగ్ ఆఫ్ వార్ పోటీలో కూడా మహిళ ఎమ్మెల్యేల జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో సభ్యురాలైన పల్లె సింధూర రెడ్డి జట్టు విజయం సాధించారు. మార్చ్ 19బీ ఇందిరాగాంధీ స్టేడియంలో తోపాటు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సింగిల్ మరియు ఉమెన్ డబుల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పల్లె సింధూర రెడ్డి విజయం సాధించారు.త్రో బాల్ మరియు షటిల్ , వీల్ చైర్ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచి టైటిల్ సాధించారు.మార్చ్ :20ఏపీలో 2003 నియామక నోటిఫికేషన్ ద్వారా ఆ తర్వాత ఉద్యోగాలు పొందిన 11,000 మంది టీచర్లు ప్రభుత్వ పోలీస్ కానిస్టేబుల్ ,ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.మార్చ్ :20 విజయవాడ ఏ వన్ కన్వర్షన్ హాల్లో శాసనసభ్యులు ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,స్పీకర్ అయ్యన్నపాత్రుడు ,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఎమ్మెల్యేలకు విజేత కప్పులను మెమెంటో లను అందజేసి అభినందించారు.

రాష్ట్రంలోని మహిళలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశ పెట్టాలి

రాష్ట్ర ప్రభుత్వానికి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ విజ్ఞప్తి

దెందులూరు మార్చి 21 నవభూమి :రాష్ట్రంలో మహిళలకు స్వయం ఉపాధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఇజ్వరపు రవి ప్రకాష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో ఇటీవల ఏలూరు నగరం దళిత సేన ఆధ్వర్యంలో లావేటి ప్రవల్లిక టీచరుగా మూడు నెలలు కాలం కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ, దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శిఖకొల్లు స్టాలిన్ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని మరియు వారి ఆర్థిక అభివృద్ధికి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని అదేవిధంగా మహిళలకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మంత్రి లోకేష్ తనయుడు నారా దేవాన్స్ జన్మదిన వేడుకలు



దెందులూరు మార్చి 21 నవభూమి :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. సినీ హీరో నంద మూరి బాలకృష్ణల ముద్దుల మనవడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బ్రాహ్మణీల ముద్దుల కుమారుడు నారా దేవాన్స్ జన్మదిన వేడుకలు దెందులూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హిందూ దేవాలయలలో దేవాన్స్ భవిష్యత్తు బాగుండాలని మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను టిడిపి మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి చేయించారు. ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పలువురు టిడిపి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

27న ఉప సర్పంచ్ ఎన్నికలు

మాడుగుల మార్చి 21 నవభూమి :మాడుగుల మండలం లోని ఈ నెల 27 నాలుగు పంచాయితీ లకు ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు శుక్రవారం తెలిపారు .మండలం లోని మాడుగుల , కేజే పురం , కింతలి , పోతన పూడి అగ్రహారం గ్రామ పంచాయితీ లకు ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఉప సర్పంచ్ ఎన్నికలు ఈ నెల 27 న ఉదయం11 గంటలకు పాలక వర్గం సభ్యులు సమావేశమై , ఉప సర్పంచ్ నీ ఎన్నుకుంటారు. ఇందుకు పాలక వర్గం సభ్యులకు నోటీసులు జారీ చేస్తారని తెలిపారు.ఈ ఉప సర్పంచ్ ఎన్నికలకు ఎన్నికల అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు.

బాలలను పనిలో పెడితే చట్ట ప్రకారం చర్యలు

మాడుగుల మార్చి 21 నవభూమి :మాడుగుల : మండలం లోని ఘాటి రోడ్ జంక్షన్‌లో రెండు దుకాణాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించినట్లు చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి.సూర్య నారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దుకాణాలలో ఎవరైనా 18 సంవత్సరాలు నిండని బాలలను పనిలో పెట్టు కుంటే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఘాటి రోడ్ జంక్షన్ లో పనిచేస్తున్న బాల కార్మికులను తక్కువ జీతం ఇస్తున్నట్లు గుర్తించామని , వారికి చట్ట ప్రకారం జీతం ఇప్పించేందుకు పై అధికారి వద్ద క్లైమ్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.కావున బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక అసమానతలు తొలగించాలి

శ్రీకాకుళం-నవభూమి : సమాజంలో ఆర్థిక అస మానతలు తొలగించడమే లక్ష్యంగా ప్రతీ జన సేన కార్యకర్త కలిసి కట్టుగా పని చేయాలని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు రూరల్ మం డల పరిధిలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో పార్టీ జెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.పాపారావు, నాయకులు సత్తిబాబు, కూరాకుల యాదవ్, సంతోష్ పండా, రాజు తదితరులు పాల్గొన్నారు..

పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

◆ అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 21: నవభూమి :పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. శుక్రవారం మారుతీ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏ మరియు బి పదవ తరగతి పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేసిన బల్లలు (డెస్కులు) చాలా చిన్నవిగా ఉన్నాయని, వాటిని మార్చాలని, అలాగే వెలుతురు సరిగా లేని రూములలో లైట్లు వేయాలని, పరీక్షలు నిర్వహించే ముందు విద్యాశాఖ అధికారులు ప్రతి పరీక్ష కేంద్రాలలోని వసతులను పరిశీలించాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై వెంటనే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో 135 పరీక్ష కేంద్రాలలో ఈరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 31,009 గాను 30,213 మంది హాజరు కావడం జరిగిందని, 796 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రైవేట్ 30 మంది విద్యార్థులకుగాను 16 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 14 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 810 మంది గైర్హాజర్ కావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు గాను 135 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 30 సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను, 1,410 ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈరోజు జిల్లా కలెక్టర్ 1 కేంద్రాన్ని, జిల్లాస్థాయి పరిశీలకులు 6 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 1 కేంద్రాన్ని, అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ 1 కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ 37 కేంద్రాలను, మొత్తం 46 పరీక్షా కేంద్రాలను సందర్శన / తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడిలకు లోనుకాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చనని సూచించారు. జిల్లాలోని 135 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు ఒకటే.. బిల్లులు రెండు

నరసన్నపేట-నవభూమి :వైసీపీ హయాంలో జగనన్న ఇళ్ల మంజూరులో అక్రమాలు అడ్డేలేదు. పాత ఇళ్లకు కూడా గత ప్రభుత్వ హయాంలో బిల్లులు మంజూరు అయ్యాయి. ఇద్దరి పేరిట పట్టాలు తీసుకుని ఒకే ఇల్లు కట్టి బిల్లులు పొందారు. నడగాం గ్రామంలోనే 11 ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని స్పందనలో ఫిర్యాదు చేయడంతో బిల్లుల బాగోతం బయటపడింది. ఇక జమ్ము జగనన్న కాలనీలో అన్నర్హులకే 60శాతం మేరకు పట్టాలు ఇచ్చి.. ఇళ్లు మంజూరు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.నరసన్నపేట మండలంలో వైసీపీ ప్రభుత్వ హాయాంలో ఇంటి పట్టాలు, ఇళ్లు మంజూరులో వైసీపీ నాయకులు చేతివాటం ప్రదర్శంచారనే ఆరోపణలు ఉన్నాయి. పాత ఇళ్లకే కొత్తగా బిల్లులు మంజూరు చేయించి డ్రా చేసుకోగా.. కొన్ని గ్రామాల్లో అన్నర్హులకు జగనన్నకాలనీలో పట్టాలు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 1600 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 30శాతం వరకు పాత ఇళ్లకే బిల్లులు చేసుకున్నారు.

గాలాయగూడెంలో ఘనంగా శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి కళ్యాణం

దెందులూరు మార్చి 21 నవభూమి :దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా సంప్రదాయబద్ధంగా జరిగింది. శ్రీ గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాల అమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా గ్రామోత్సవం(రథోత్సవం) నిర్వహించి కళ్యాణ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు వర్మను ఆదర్శంగా తీసుకున్న ధర్మన్న భాగ్యరెడ్డివర్మ బౌద్ధ దృక్పథాన్ని మాత్రం అలవర్చుకోలేకపోయాడు. కవిగా కీర్తి నార్జించాలనే ఉబలాటంతో కాకుండా, అంటరాని ప్రజల ఆర్తిని అక్షరీకరించాలనే ధ్యేయంతో విలువైన రచనలు చేసిన కుసుమ ధర్మన్న సాహిత్యం పైన మరింత చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఉంది . బోయి రాంబాబు. సీనియర్ జర్నలిస్ట్.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

30 సంవత్సరాల పోరాట ఫలితమే నేడు అసెంబ్లీలో తీర్మానం

కోసిగి మార్చి21 (నవభూమి) మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న 30 సంవత్సరాల పోరాట ఫలితము వల్లనే నేడు ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని కోసిగి ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా శుక్రవారం నాడు కోసిగి మండలం అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఎస్సీ వర్గీకరణ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీనారా చంద్రబాబు నాయుడు కి వారి నేతృత్వంలో ఎస్సీవర్గీకరణ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎంఎస్పి జిల్లా నాయకులు దుర్గప్ప మాదిగ అదేవిధంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సామెల్ మాదిగ అధికార ప్రతినిధి మొండి నరసింహులు మాదిగ మండల ఉపాధ్యక్షులు ప్రకాష్ హర్షం వ్యక్తం చేస్తూ వారికి ఇక ధన్యవాదాలు తెలిపారు .మాదిగల చీరకాల కోరిక అయినా ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ 30 ఏళ్ల ఉద్యమ పోరాట ఫలితమే వారు గుర్తు చేశారు .కార్యక్రమంలో తిక్కస్వామి సంగటి నరసింహులు ఈశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

రత్నాపురం గ్రామానికి రోడ్డు వేయండి మహా ప్రభు

రత్నాపురం గ్రామస్తుల డిమాండ్

దెందులూరు మార్చి 21 నవభూమి :స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా అప్పటికి భీమడోలు మండల కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న గుండుగోలు శివారు రత్నాపురం గ్రామానికి సరైన రహదారి లేక గ్రామస్తులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రత్నాపురం గ్రామస్తులు కోరుతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి గుండుగోలను నుండి రత్నాపురం గ్రామము వరకు తారు రోడ్డున మంజూరు చేసి వెంటనే వేసి గ్రామ ప్రజల బాధలను సమస్యలను తీర్చాలని రత్నాపురం గ్రామస్తులు. వాహనదారులు చేపల చెరువుల రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు

ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర

అమలాపురం మార్చి 21.(. నవభూమి ప్రతినిధి) :అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో ఈ నెల 25 నుండి 28 వరకూ నాలుగు మండలాలు ఒక పట్టణంలో 60 కిలో మీటర్లు సైకిల్ యాత్ర చేపట్టడం జరుగుతుందని .ఈ నాలుగు రోజులు జరిగే చైతన్య యాత్రలో సి.పి.ఎం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి.శ్రీనివాసరావు పాల్గొంటున్నారనీ సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం అమలాపురం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా చైతన్య యాత్ర సంబంధించి కరపత్రం ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రా మాల్యాద్రి మాట్లాడుతూ అమలాపురం పట్టణం, అమలాపురం రూరల్ మండలం, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజాచైతన్య యాత్ర నిర్వహిస్తున్నామనీ ఈ యాత్ర ,కారాలు అందించి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా ఈ మండలాలలో కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, దళితులు, బలహీనవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల పరిష్కారం దిశగా ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామనీ ఏప్రిల్ 1వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని వెంకటేశ్వర రావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జి దుర్గాప్రసాద్ టి నాగవరలక్ష్మినాయకులు శ్యామలా శివ తదితరులు పాల్గొన్నారు

ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవ వేడుకలు

అనంతపురము, మార్చి 21: నవభూమి :ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని డి ఈ ఐ సి లో డా. ఈ బి. దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలు, వారి తల్లిదండ్రులు, డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొని వేడుకను ఎంతో ఉత్సాహంగా జరిపారు. ప్రత్యేకించి, పిల్లలకు ఉత్సాహం కలిగించే విధంగా వివిధ వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి అభివృద్ధికి సంబంధించి వివరాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. జి. నారాయణస్వామి మాట్లాడుతూ, డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలకు సరైన ప్రోత్సాహం, చికిత్స, సహాయ కార్యక్రమాలు అందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని, పిల్లల బలహీనతలను అధిగమించేందుకు సహాయపడాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డి ఈ ఐ సి బృందానికి, పాల్గొన్న అందరికీ దివ్యా పిల్లల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆలంబన స్వచ్ఛంద సంస్థ భోజన సౌకర్యం కల్పించారు.

సేవలు ప్రజలకు మరింత చేరువకావాలి

శ్రీకాకుళం-నవభూమి : పోలీ సు సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఎచ్చెర్ల ఆర్మ్డ్ రిజర్వ్ విభా గం, పోలీసు కార్యాలయం, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, పాస్‌పోర్టు విభాగాల ను సందర్శించి రికార్డులు నిర్వహణను పరిశీలించారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా సాయుధ దళాల పనితీరు, ఆయుధా లు, రికార్డులు, మోటారు వాహనాల వినియోగం తదితర వాటిని పరిశీ లించారు. కార్యక్రమంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ కేవీ రమణ, ఏఆర్ డీఎస్పీ ఎల్.శేషాద్రి, డీపీవో ఏవో గోపీనా?థ్, స్పెషల్ బ్రాంచ్ ిసీఐ ఇమ్మా న్యూల్‌రాజు, డీఎస్పీలు వివేకానంద, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దళిత సాహిత్యోద్యమ వేగుచుక్క కుసుమ ధర్మన్న

అమలాపురం .మార్చి20.(నవభూమి బ్యూరో) :జాతీయోద్యవ ంసందర్భంలో రాజమండ్రి వచ్చిన మహాత్మగాంధి మాల మాదిగ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, ఒక ప్రజానాయుకుణ్ణి ఆహ్వానించారు. గాంధీ పిలిచాడుకదా అని ఆనాయకుడు మహ దానందంతోఅమాంతం పరుగెత్తుకుంటూ వెళ్లలేదు . '' అంటరాని ప్రజల పట్లనిజంగామీకు ప్రేమ ఉంటే స్వయంగా మా మాల పేటకు రావాలని" ఆనాయకుడ ంగాంధీ ఆహ్వానాన్నితిరస్కరించాడు. గాంధీ స్వయంగా లక్ష్మీవారపుపేటకు వెళ్ళిఆనాయకుడి నికలు సుకున్నాడు. అంటరాని ప్రజల సంక్షేమానికి సంబధించిఆ నాయకుడ ిసూచనలు ,సలహాలు తీసుకున్నాడు.అచంచలమై అతనిదీ క్షాదక్షతలను, ఆత్మగౌరవతత్త్వాన్ని గహించిన గాందీ ,అప్పటికప్పుడ ంఅభినందన పత్రంరాసి ఆయనకం దించాడు.సం స్కృతం,ఆంగ్లం,హింది, ఉర్దూభాషల్లో అభినివేశం కలిగిన ఆనాయకుడు ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తో పాటు నిజా మాంధ్రలోనిప్రముఖ నాయకుల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. అణగారినవర్గాలఅభివృద్ధికి జీవితాన్ని ధారపోసిన ఆప్రజానాయుడి పేరుదళిత ఉద్యమ వైతాళికుడుకుసుమధర్మన్న."హక్కుకై ప్రాణమిడుట ద్రోహంబుకాద"ని తెలుగు సాహిత్యంలో తొలిసారిగాదళి తహక్కులదండోరమ్రోగించినకవి. కుల,మత, వర్గాది సనాతన వ్యాధులతో కునారిల్లుతున్న సమాజ ఆరోగ్యానికి తన రచనల ద్వారా సముచితమైన కార్యాచరణ ప్రణాళిక నందించిన అసమాన సాంస్కృతిక వైద్యుడు కుసుమధర్మన్న. దేశ సౌభాగ్య మూలాలను విస్మరించి స్వరాజ్య ఫలాలను ఆరగించాలని వడివడిగా పరుగులుతీస్తున్నపోరాటయోధులకు సరైనదారిచూపినదార్శనికుడుకుసుమధర్మన్న. 1884సవత్సరంలో రాజమండ్రిలోని లక్ష్మీవారపుపేటలో కుసుమ వీరాస్వామి, నాగమ్మదంపతులకుధర్మన్నజన్మించాడు. తల్లిదండ్రులి ద్దరూవ్యవసాయ కూలీలు.ఆదిఆంధ్రప్రాథమికపాఠశాలలోఐదవతరగతి పూర్తిచేసి, తరువాత థర్డ్ ఫారం చదివి ఆయుర్వేదంలో వైద్య విద్వాన్ పట్టా పొందాడు. భారతదేశంలో సరికొత్తసామాజిక చైతన్యానికి బాటలువేసిన ఆదిఆంధ్ర, ఆదిహిందూ ఉద్యమాల బాటలో ముసుముందుకు సాగిపోయాడు. 'ఆధునికాంధ్రసాహితీ చరిత్రలో ప్రప్రథమ ప్రజా వాగ్గేయకారుడు కుసుమ ధర్మన్న' అని సి వి తొలిసారిగా ధర్మన్నపై పరిశోధనాగ్రంథాన్ని వెలువ రించాడు.కుసుమ ధర్మన్నసాగించిన సామాజిక ఉద్యమాన్ని ,ఆయన సాహిత్య తత్త్వాన్నిఅర్థం చేసుకోడానికి ఈ గ్రంథం ఎంతగానో ఉపయోగ పడుతుంది.2016 లో ప్రజాశక్తి బుక్ హౌస్ వారు ధర్మన్న రచనలను సేకరించి, వాటిని పునర్ముద్రించి ఈ మహనీయుని జీవితం పై ,సాహిత్యం పై కొత్తవెలుగులు ప్రసరించారు. కవిగా, రచయితగా పత్రికా సంపాదకునిగా, బహుముఖ పాత్ర పోషించిన ధర్మన్న వెలివాడల చీకటిలో కుమిలిపోతున్న దళిత జాతిని చైతన్యభరితం చేశాడు. ఆధిపత్యవర్గాలనిర్దేశించేప్రధానస్రవంతిఉద్యమాలవెల్లువలోకొట్టుకుపోకుం డా,మొక్కవోనిసంకల్పంతో''ఆత్మగౌరవంబు నలరంగ", "సాంఘిక సమరమ్ము సలుపంగ" కుసుమ ధర్మన్న అట్టడుగు బతుకు పొరల్లోకి సాగిపాయాడు. అస్తిత్వ ఉద్యమాలు, కుల నిర్మూలనా పోరాటాలు అందించిన కొత్త ఎజెండా వెలుగుల్లో దళిత సాహిత్య చింతన గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా చర్చలు జరుగుతున్న ఈ సందర్భంలో దాదాపు వంద సంవత్సరాల క్రితమే దళిత సాహిత్య మౌలిక ఆశయాలను దశదిశలా చాటిచెప్పిన కుసుమ ధర్మన్న సృజన తత్వాన్ని, జీవన గమనాన్ని తడిమిచూస్తే ఆయన ప్రత్యామ్నాయ దృక్పథం అవగతమవుతుంది. ఆధునికాంధ్ర మహాకవులు 'హంగ్రీథర్టీస్' ప్రభావిత మహామహులు చూపుసారించనిఅసమసమాజముఖచిత్రాన్నికు సుమధర్మన్నత నరచనల్లోఅద్భుతంగాఆవిష్కరించాడు. అణగారి నవర్గాల నాయకుడిగా నిరంతరం ప్రజాజీవితంలోగడిపిన ధర్మన్న తదనుగుణమైనఅనుభవాలతో,దళితజీవనవాస్తవికతతోగొప్ప రచనలు చేశాడు .'నిమ్నజాతిముక్తితరంగిణి', నిమ్నజాతుల ఉత్పత్తి,అసురపురాణం, మద్యపాననిషేధము, హరిజనశతకం, మాకొద్దీనల్లదొరతనము(గేయం,మాలకా కి.(నవల),అంటరానివాళు ళ(కథలు)లాంటిరచనలతోదళితసాహిత్యానికిదారిచూపాడు. '' ధర్మన్న ఆయుర్వేద వైద్యుడు ముఖం చూచి రోగం గుర్తించేవాడు .నాడీ చూచి మందు లిచ్చేవాడు.స్వయంగా కొన్ని పేటెంట్ మందులు తయారు చేసి అమ్మేవాడు .మంచి వక్త ,హరిజన నాయకుడు ,ఆజానుబాహుడు ,స్ఫురద్రూపి ,స్నేహశీలి ,దయాళువు ,కులమత భేదాలు లేని ఆపద్బాంధవుడు .హిందూ సామాజి కదురాచారాలనుస ేహాతుంకంగాఖండించేవాడుతప్పఅగౌరవపరచేవాడుకా. డు"(నాకుతెలిసి నజాషువా)అన్నబోయిభీ మన్న మాటల్లోకుసుమధర్మన్నవ్యక్తిత్వం అర్థమవుతుంది.'స్వరాజ్యం నా జన్మహక్కు' నినాదానికి భిన్నంగా 'సమానత్వం నా జన్మహక్కు' అని జాతీయోద్యమపరిమితులనువిమర్శించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కంటే ముందుగానే కుసుమ ధర్మన్న 1921నుండి దళిత జాతీయ వాదాన్ని తన పాటల ద్వారా,పద్యాల ద్వారా సరళ సుందరంగా ప్రబోధించాడు. సామాజిక ప్రతిబంధకాల పట్ల మౌనం వహించి, స్వదేశ దాస్య బంధనాలను నిర్మూలించాలనే సందేశంతో సమకాలిన కవులందరూ ఘోషిస్తుంటే,"స్వకు లమున కాపాదించిన హైన్యతను నివారించు టయే జీవితో ద్దేశము"గా కుసుమ ధర్మన్న కవితాగానం చేశాడు. స్వాతంత్ర్యోద్యమ కవులు భారతదేశ ేవిముక్తి తత్వోపదేశాలను ప్రవచి స్తుంటే ఇందుకు భిన్నంగా కుసుమ ధర్మన్న "నిమ్మజాతి ముక్తి తరంగిణి"యై జీవితపు సన్నని సందుల్లోకి ప్రవహించాడు. జాతీయోద్యమ కవులు, రచయితలు, భారతదేశ పౌరాణిక, చారిత్రక, సాంస్కృతిక వైభవప్రాభవాలను కీర్తిస్తుంటే ధర్మన్న మాత్రం సామాజిక వాస్తవికతను అర్థంచేసుకుని దళితుల చారిత్రక ఔన్నత్యాన్ని దళితుల సాంస్కృతిక ఘనతను, వారి శ్రమైక జీవనస్థితిగతులను విశదీకరించాడు. "ఆర్యులనెడు బ్రాహ్మణాదులాసియ నుండి వలస వచ్చి నీదు పంచజొచ్చి కొల్లగొట్టి రాజ్యమెల్ల దోచితిరటయ్య " అంటూ ధర్మన్న ఆర్య వలసవాదుల, దోపిడిదారుల అసలు రహస్యాలను బట్టబయలు చేశాడు. బ్రిటీష్ పాలకుల దుర్నీతిని ఎండగట్టాడు. ఒకవైపు సాటి మనుషులను కఠినంగ అణిచి వేస్తూనే, మరొకవైపు తెల్లదొరల ఆధిపత్యాన్ని వ్యతిరేకించేనాయకుల ద్వంద్వ ప్రవృత్తిని ధర్మన్న విమర్శించాడు ప్రత్యామ్నాయ వివేచనతో, అనుభవజ్ఞానంతో జాతీయోద్యమ లోపభూయిష్ట విధానాలను ఎంతో సాహసోపేతంగా ఎత్తిచూపాడు. గరిమెళ్ళ సత్యనారాయణ రచించిన మా కొద్దీ 'తెల్లదొరతనం' అనే గేయం తెలుగు నాట ప్రతిధ్వనిస్తున్న సమయంలో ఖ్యాతి గాంచిన గరిమెళ్ళ గేయస్ఫూర్తికి భిన్నంగా 'మా కొద్దీ నల్లదొరతనం' అనే గీతంతో కుసుమ ధర్మన్న సాహిత్యంలో సంచలనం సృష్టించాడు. అణగారిన ప్రజల్లో అగ్ని పర్వతంలా పెల్లుబుకుతున్న భావావేశానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ గీతం భారతీయ సాహిత్యంలోనే విలక్షణమైనదిగా పేర్కొనవచ్చు. చారిత్రాత్మకమైన విప్లవాత్మకమైన మా కొద్దీ నల్లదొరతనం గీతం దళిత జాతీయ వాదానికి మేనిఫెస్టోలాగా కనబడుతుంది. "అంటు దోషము మానరేల? దాని విడుదలకై ఇంత పంతము మీకేల?" అంటూ సంకుచిత నాయకుల గుండెలదిరేలా ప్రశ్నించి ధర్మన్న కుల నిర్మూలనా తత్వాన్ని నూరి పోశాడు. 'దీన జాతుల దుర్గతి'ని రూపు మాపే వరకు, దళితుల కన్నీరు సంపూర్ణంగా ఇంకిపోయే వరకు "అస్పృశ్యత బడబానల జ్వాల" చల్లారేవరకు స్వరాజ్య రథము ముందుకు సాగదని ధర్మన్న శాస్త్రీయ దృష్టితో నిర్ధారించాడు. 'హిందూయిజం సామ్యవాదాన్ని సహించలేదని' ,భారతీయ కమ్యూనిస్టులు ముందుగా కుల వ్యవస్థను ఢీకొనక తప్పదని పరోక్షంగా తెలియజేశాడు. దళితులసర్వతోముఖ విముక్తికి అవరోధమైన వర్ణ వ్యవస్థను స్థిరీకరించే భూస్వామ్య విధానంపై కూడా ధర్మన్న నిప్పులు చెరిగాడు. అవిశ్రాంతమైన శ్రమతో తమ జవ సత్వాలను ధారపోసి వ్యవసాయ అభివృద్ధికి ఆధారభూతంగా నిలిచే కూలీలతో సంబంధం లేకుండా 'తాళం వేసితిని గొళ్ళెం మరచితిని' అన్నట్లుగా కేవలం రైతును మాత్రమే తెలుగు కవులు ఉన్నతీకరించారు. ఇలాంటి వేలం వెర్రి సాహిత్య తత్వాన్ని త్రోసి రాజని బడారైతుల పెత్తనాన్ని విమర్శించి దళిత పాలేరుల కృషిని ప్రస్తుతించాడు ధర్మన్న. "కడుపు గొట్టి నీదు కష్టార్జితములాగి .గుణముధనము జెరచి కూడు తినుచు. గొప్పవాడననచు నొప్పుచుండడె? రైతు" అంటూ రైతుల ఉన్నతికి దళితుల పతనానికి కారణాలను విశ్లేషించాడు. అణగారిన కూలీల కష్టానికి తగిన ఫలిత మందించకుండా వారి శ్రమతో రైతులు బొర్రలు పెంచుకుంటున్నారని ధర్మన్న ఆరోపించాడు. కూలీలు లేకపోతే రైతు ఒక్క క్షణంకూడా చెల్లు బాటు కాదని తెగేసి చెప్పాడు. "పేదవగుట నిన్ను పీడింపడే రైతు"బీ "కష్టబెట్టి నిన్ను కాజేయడే రైతు"బీ వేధింపడే రైతు" బాధింపడే రైతు" అంటూ ధర్మన్న కరుడు కట్టిన భూస్వాముల దోపిడిని తీవ్రంగా నిరసించాడు. "కాపు333 కమ్మ రైతులకు కరుణ లేదండోయి.రేపు మాపులేడిపించి ఏపుకు తింటారండి బాబు" (దండాలు పాట) "రోగమొచ్చినా", "భార్య ప్రసవించినా ఎట్టి తప్పదంట" (నల్లదొరతనం పాట) దళితు లనుభవిస్తున్న దుర్భరమైన శ్రమ భారాన్నిబీ అగ్రకుల రైతుల ఆగడాలను ఏకరువు పెట్టాడు. దేశానికి వెన్నెముకగాకీర్తింపబడుతున్న రైతుకు కూలీలు, జీతగాళ్లే అసలైన వెన్నెముకలనే అరుదైన సందేశం ధర్మన్న పాటల్లో పరిమళిస్తుంది. "ఏదానికైన మనము లేకున్న జరగదు నిజము" మన సేవమానుకున్న దేశానికన్నము, సున్న" (జన్మహక్కులు లేనట్టి జన్మమేల) కూలీలైన 'దళితులే నిజమైన 'అన్నదాత'లని వారి అభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉన్నదని ధర్మన్న తెలియ పరిచాడు. ఒక తల్లి అన్ని కోణాలలో నుండి తన బిడ్డ యోగక్షేమాలను గురించి ఆలోచించినట్లుగా కుసుమ ధర్మన్న అన్ని రంగాల్లో దళితులు అభివృద్ధి చెందాలని బలంగా విశ్వసించాడు. దళితుల ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దాలనే సంకల్పంతో 1945 లోనే ధర్మన్న ప్రత్యేకంగా హరిజన బ్యాంక్ స్థాపించాడు .రెక్కాడితేకాని డొక్కాడని దళితుల ఆర్థిక పరిస్థితిని, వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న మద్యపానం వల్ల సంభవించే శారీరక, మానసిక బాధలను మద్యపాన నిషేధం' అనే వ్యాసంలో విపులంగా చర్చించాడు.. పెట్టుబడిదారులు నిర్వహించే పత్రికల్లో ప్రజాస్వామ్య విలువలకు, పీడిత ప్రజల ఆకాంక్షలకు తావులేదని గ్రహించిన ధర్మన్న అనేక వ్యయప్రయాసల కోర్చి 'జయభేరి' పత్రికను స్థాపించి దళిత జర్నలిజానికి అంకురార్పణ చేశాడు. అణగారిన ప్రజల పోరాటాలకు గొంతునిచ్చి సందేశాత్మకమైన, సృజనాత్మకమైన శీర్షికలతో సమానత్వ ఎరుకను ప్రబోధించే చిన్న కథలతో, రాజకీయ వ్యంగ్య వ్యాసాలతో 'జయభేరి' పత్రికను వెలువరించాడు. ఆంధ్రోద్యమ నేపథ్యంలో తన సమకాలీన తెలుగు కవులు ఆంధ్ర ప్రశస్తిని కవిత్వీకరిస్తున్నప్పుడు 'అసుర పురాణం'తో ఆయన సమాంతర చరిత్ర నిర్మాణానికి పాదులు వేశాడు. మూలవాసులైన దళితులే భారతదేశ పూర్వ పాలకులని, ఆర్యుల దండయాత్ర మూలంగా నిందించబడి నీచ జాతులుగా చిత్రంపబడ్డారని కొత్త ప్రతిపాదనలు చేశాడు. అసుర పురాణం ద్వారా ధర్మన్న, దళిత చరిత్ర కారుడిగా కూడా వైవిధ్యభరితమైన పాత్ర పోషించాడు.కుసుమ ధర్మన్న ఎంత మంచి ఉపన్యాసకుడో అంతకంటే గొప్ప కళాకరుడనే విషయం చాలామందికి తెలియదు. శ్రావ్యమైన కంఠంతో, హరికథా కీర్తనలసంగీతబాణిలో ఆయన పాటలు ఆలపిస్తుంటే ప్రేక్షకులు మైమరచిపోయేవారు. హైదరాబాద్ లో జరిగిన అఖిలభారత ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ మొదటి సమావేశంలో తులసీపంథ్, నానక్ పంథ్, కబీర్ పంత్ లాంటి భజన కళారూపాలతో పాటు ధర్మన్న పాడిన పాటలు సభలో కొత్త ఉత్తేజాన్ని కలిగించాయి. ధర్మన్న పాడిన తెలుగు పాట రాష్ట్రేతరులైన వివిధ భాషల కళాకారులను, కార్యకర్తలను ఆలరించిందంటే ఆయన సంగీత బాణీల గొప్పతనం అర్థమవుతుంది. (భాగ్యోదయంపేజీ 27) ఆ రోజుల్లో దళితుల్లో ఎక్కువ శాతం నిరక్షరాస్యులు కావడం వల్ల వారిని చైతన్యపరచటానికి కుసుమ ధర్మన్న తనను తాను వాగ్గేయకారునిగా తీర్చిదిద్దుకున్నాడు. "అపూర్వ సంఘ సంస్కరణం" (హరిజన శతకం – అవతారిక) కావాలని సూచించి, పీడిత ప్రజల సంస్కరణయే నిర్మాణాత్మకమైన సంస్కరణ అని ధర్మన్న పేర్కొన్నాడు. "కుండలో కూడు కుండలోనే ఉండాలి బిడ్డ మాత్రం దొడ్డుగా ఉండాలి" అనే సామెతతో కులవ్యవస్థ యథాయథంగా కొనసాగాలి కాని అంటరానితనం అంతరించాలనినేతి బీరకాయ నీతులు వల్లించే నాటిసంస్కర్తలను ధర్మన్న విమర్శించాడు. ఈ సంస్కర్తలు ముసోలినీ, హిట్లర్ల కంటె మించిన డిక్టేటర్లని ధర్మన్న హెచ్చరించాడు. కుసుమ ధర్మన్న సామాజిక ఉద్యమ రంగంలో అడుగుపెట్టిన తొలి దశలో హరిజనోద్యమాన్ని ప్రారంభించిన గాంధీ ఆదర్శాలను, ఆయన నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను అమితంగా అనుసరించాడు. గాంధీపై గౌరవంతో తన ఇద్దరు కుమారులకు పతితపావన మూర్తి, మోహనదాసు అని పేర్లు పెట్టుకున్నాడు. గాంధేయ వాదులు చెప్పినట్లుగా" "హిందువులారాధించు దైవములను భక్తితో పూజిస్తామని' అణగారిన వర్గాల ప్రతినిధిగా ధర్మన్న హామీ ఇచ్చాడు. పరిణామక్రమంలో కుసుమ ధర్మన్న హిందూ మతానికి,నాటి కాంగ్రెస్ గాంధీకి దూరమయ్యాడు. అంబేద్కర్ ప్రతిపాదనతో దళితుల రాజకీయ హక్కుల పరిరక్షణకోసం బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించిన 'కమ్యూనల్ అవార్డు'ను గాంధీ వ్యతిరేకించి ఆమరణ నిరాహారదీక్ష చేశాడు. ఈ పరిణామంతో కింది కులాల ప్రజల్లో గాంధీపట్ల వ్యతిరేకత పెరిగింది. కుసుమ ధర్మన్న కూడా గాంధీ తత్వాన్ని అనుమానించాడు. దళితుల పట్ల గాంధీ సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తుంటే, అంబేద్కర్ కన్న తల్లి ప్రేమను చూపిస్తున్నాడని ఆయన భావించాడు.ఈ మాటలను జయభేరి పత్రిక కవర్ పేజీలో ఎంతో సాహసోపేతంగా ధర్మన్న ప్రచురించాడు. "గాంధీ గారు మేక పాలు పిండుకొని త్రాగుతూ, మేక పిల్లని ఒడిలో వుంచుకొని దాని తల తోక సవరించి. ఓ మై డియర్ కిది నా ప్రియమైన మేక పిల్లా ! అని ముద్దాడి ప్రేమించడం ఎంతో హరిజన సేవకుల ప్రేమ కూడా అంతేనని" హరిజనోద్యమ లోగుట్టును ధర్మన్న బయటపెట్టాడు. భారతదేశంలో దళితుల బహుముఖీన ప్రగతికి బాటలు వేస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సముచిత కార్యాచరణను ఆయన బోధనలను, తాత్త్వికత విలువలను ధర్మన్న అర్థం చేసుకొని ,చివరివరకూ అంబేద్కర్ వాదిగా జీవించాడు. అంబేద్కర్ యోలా డిక్లరేషన్ ప్రకటించిన తరువాత ధర్మన్న మత దృక్పథం పూర్తిగా మారిపోయింది. అంబేద్కర్ ప్రభావంతో ధర్మన్న ఈమత అణిచివేత వైఖరిని నిశితంగా అర్థం చేసుకున్నాడు. మాకొద్దీ నల్లదొరతనం పాటల్లో హిందూమతం పట్ల కొంత సానుకూల అభిప్రాయాన్ని (1921) వ్యక్తం చేసిన ధర్మన్న " "మేమేగ లేమండోయ్ – సైతాను మతముతోటి సాగలేమండోయ్ (దండాలు పాట (1933) అనిహిందూ,క్రైస్తవ మతాలపట్ల విముఖత తెలియజేశాడు "ఓ హిందూ సంఘమా నీకు సెలవు సెలవు" (ధర్మన్న విజయనగరం ప్రసంగం 1936) అని ప్రకటించాడు. హైదరాబాద్ కేంద్రంగా దళిత విముక్తి కోసం చారిత్రాత్మకమైన పోరాటం చేసిన భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తి, ఆయన స్థాపించిన ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్, జీవరక్షా జ్ఞాన ప్రచార మండలి, మన్యసంఘాల పనితీరు, ఆ సంస్థల లక్ష్యాలు కుసుమ ధర్మన్న ఉద్యమ ప్రస్థానానికి ఎంతగానో దోహదపడ్డాయి. మాకొద్దీ నల్లదొరతనం గీతంలో తెలంగాణ దళిత సంస్కర్తలైన బాలముకుందు, రావిచెట్టు రంగారావు, పల్లాట శేషయ్య, ఆదయ్యలాంటి ఎంతో మంది సేవలను ధర్మన్న స్మరించుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ ను కుసుమధర్మన్న గుండెలకు హత్తుకున్నాడని, నైజాంరాష్ట్ర సంస్కర్తలగురించి ధర్మన్న లాగా తెలంగాణవాళ్లు రికార్డు చేయలేదని (ఇంగులం దళిత అస్తిత్వ వ్యాసాలు) సంగిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నాడు. హైదరాబాద్ రాజ్య ప్రభుత్వంలో విద్యాశాఖామంత్రిగా ఉన్న బి.యస్ వెంకటరావువద్ద ధర్మన్న పౌర సంబంధాల అధికారిగాపనిజేశాడు. "అనేక విషయాల్లో భాగ్యరెడ్డి వర్మను ఆదర్శంగా తీసుకున్న ధర్మన్న భాగ్యరెడ్డివర్మ బౌద్ధ దృక్పధాన్ని మాత్రం అలవర్చుకోలేకపోయాడు. కవిగా కీర్తి నార్జించాలనే ఉబలాటంతో కాకుండా, అంటరాని ప్రజల ఆర్తిని అక్షరీకరించాలనే ధ్యేయంతో విలువైన రచనలు చేసిన కుసుమ ధర్మన్న సాహిత్యం పైన మరింత చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఉంది .

బోయి రాంబాబు. సీనియర్ జర్నలిస్ట్

చిన్న పొరపాట్లు జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 21 : నవభూమి :చిన్నచిన్న పొరపాట్లు కూడా జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి 10వ తరగతి పరీక్షలు, హౌసింగ్, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, హెల్త్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఎల్డీఓలు, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, ఎం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దామరమడుగు వాసులు

నెల్లూరు,మార్చి 21,(నవభూమి)::దామరమడుగు గ్రామంలోని ఆర్ ఆర్ నగర్,గుంటకట్ట ప్రాంతానికి చెందిన 100మందికి పైగా ముస్లిం మహిళలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంతానికి చెందిన దాదాపు 700 మంది రేషన్ కార్డులు కలిగి వున్నా అలాట్మెంట్ లేదన్న కారణంగా గత మూడేళ్ళుగా రేషన్ బియ్యానికి నోచుకోలేదు.అర్హులైన తమకు బియ్యం తదితర నిత్యావసరాలు అందివ్వాలని అధికారులు,ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోగా అలాట్మెంట్ లేదన్న సమాధానమే వచ్చేది.విసిగి వేశారని ఆర్ ఆర్ నగర్,గుంటకట్ట వాసులు స్థానిక నాయకులు జగదీష్ ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని సంప్రదించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోనికి దిగిన అధికారులు మూడేళ్ళుగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసరాలు నోచుకోని దాదాపు 700మందికి బియ్యం సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దామరమడుగు టిడిపి నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో తమ సమస్యను పరిష్కరం చూపించిన దామరమడుగు ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంత వాసులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెట్టి రాజగోపాల్ రెడ్డి,బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి,కెవి శేషయ్య,మైనారిటీ నాయకులు రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ అధికారులు వాహనాలు తనిఖీ

దెందులూరు మార్చి 21 నవభూమి :ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ఆదేశాల మేరకు శుక్రవారం ఏలూరు పట్టణంలో వాహన తనిఖీ అధికారులు ఆటో రిక్షాలను తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో 45 పైగా ఆటో రిక్షాల్లోని లౌడ్ స్పీకర్ల కనెక్షన్లను తొలగించారు. మరియు వాహనాలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి లైట్లు తీయించి వేశారు. ఆటోలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి లైట్లు వలన ఎదురుగా వచ్చే వాహన చోదకులకు ఇబ్బంది కలుగుతుందని మరియు ఆటో రిక్షా లోని లౌడ్ స్పీకర్లు నుంచి వెలువడే అధిక ధ్వని ప్రయాణికులకు అసౌకర్యానికి గురిచేస్తుందని డిటిసి తెలిపారు .రహదారి భద్రత నియమాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు వాహన తనిఖీ అధికారులు రమేష్ బాబు .జగదీష్ పాల్గొన్నారు.

అనంతపురం అభివృద్ధికి మరింత నిధుల కేటాయించండి

పార్లమెంటు లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం మార్చి 21 నవభూమి : పార్లమెంట్లో జలశక్తి మంత్రిత్వ శాఖకు మంజూరైన నిధులపై జరిగిన చర్చలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , అనంతపురం జిల్లాకు మరింత నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కిజలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్ కి, దేశంలోని నీటి భద్రతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.2025-26 బడ్జెట్లో జలశక్తి మంత్రిత్వశాఖకు ?99,503 కోట్లు కేటాయించడం ప్రాధాన్యతసంపన్నమైన అడుగు అని ఎంపీ పేర్కొన్నారు. అయితే,అనంతపురం జిల్లా దేశంలో రెండవ అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా ఉండటంతో ఇక్కడి రైతులు తీవ్రంగా నీటి సమస్యలనుఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. 2014-2019 మధ్య చేపట్టిన పలు ప్రాజెక్టుల ద్వారా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ విస్తరణ, డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు అధిక సబ్సిడీలు అందించామని, ఎస్ సి ఎస్ టి రైతులకు 90% ఇతర రైతులకు 80% వరకు సబ్సిడీ ఇచ్చి బోరు సాగును ప్రోత్సహించామని ఎంపీ గుర్తు చేశారు. అలాగే, పట్టీసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి రాయలసీమ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసామని అన్నారు. కానీ, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ముఖ్యమైన లిఫ్ట్ పంపులు నిలిచిపోవడం, కాలువలు అసంపూర్తిగా ఉండటంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు సత్వరంగా పూర్తయ్యేలా చూడాలని, అనంతపురం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు.అంతేగాక, అనంతపురాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా సంవత్సరానికి ?100 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేయాలని, అదనంగా రైతులకు ఉచిత సోలార్ పంపులను అందించే అవకాశాలను కూడా పరిశీలించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లాపై గీతం

కలెక్టర్‌తో చర్చించిన ప్రముఖ గాయకుడు మనో

బాపట్ల -నవభూమి : బాపట్ల జిల్లా గీతాన్ని పాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖ గాయకులు మనో నాగుర్ బాబు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన చాంబర్లో కలిశారు.చందోలు బంగ్లాముఖి దేవాలయానికి వెళ్తూ,మార్గమధ్యంలో ఆయన కలెక్టర్‌ను కలిశారు.కలెక్టర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు.వారిరువురు 10 నిమిషాల పాటు జిల్లా గీతంపై చర్చించుకున్నారు.కలెక్టర్ కోరిక మేరకు బాపట్ల జిల్లా గీతాన్ని ఆలపించడానికి మనో అంగీకరించారు.బాపట్ల జిల్లా గీతాన్ని తయారు చేయాలని గత ఏడాది కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,భావపరి పుస్తకో ద్యమ సమితి వారు బాపట్ల చరిత్ర ప్రతిబింబించే విధంగా జిల్లా గీతాన్ని రచించాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తూ పోటీ నిర్వహించారు.ఈ పోటీలకు 10 ఎంట్రీలు వచ్చాయి.వీటిని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించి,భావపురి రచయితల సంఘం కార్యదర్శి నందిరాజు విజయ్‌కుమార్ రచించిన గీతాన్ని బాపట్ల జిల్లా గీతంగా ఎంపిక చేశారు.బాపట్ల జిల్లా విశిష్టతపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాన్ని కలెక్టర్ ద్వారా మనోకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,కాకుమాను గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయుని అచ్యుతుని నాగపూర్ణ రమాదేవి,పుస్తకోద్యమ సమితి కార్యదర్శి జీవీ పాల్గొన్నారు.



పల్లెకు ఊపిరి పోసిన పథకం

జాతీయ ఉపాధి హామీ పథకం

అమలాపురం మార్చి 21:.(నవభూమి ప్రతినిధి.) :పల్లెకు ఊపిరి పోసిన పథకంగా విరాజిల్లుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమ లులో భాగంగా రాష్ట్రం లోనే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వివిధ పనుల పురోగతి పై సమీక్షించారు. జిల్లాలో ఈ ఆర్థికసంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టవలసిన 57 లక్షల పనిదినాలకు గాను 56 లక్షల పనిదినాల కల్పన సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాబోయే ఆర్థిక సంవత్సరంలో చిన్న, సన్నకారు రైతులకు చెందిన లక్ష ఎకరాల్లో పండ్ల తోటల పెంచడానికి ప్రణాళికలు సిద్ధం, పంట సేద్యపు నీటి కుంటలు నిర్మాణం, కొండపల్లి హస్త కళాకారులకు ముడి సరుకు లభ్యత ఏటి కొప్పాక హస్త కళాకారులకు కావలసిన ముడి సరుకు లభ్యత బొబ్బిలి వీణల తయారీకి పనస మొక్కలు పెంచడానికి చర్యలు వంటి అంశాలు, పల్లె పండగ పనులైన గోకులాలు, సిసి రోడ్లు నిర్మాణాల పురోగతిపై సమీక్షించినట్టు కలెక్టర్ వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రోజువారి సగటు వేతనాన్ని రూ.291.21 చెల్లిస్తూ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పల్లె పండగలో 896 గోకులాలు మంజూరు చేయగా వీటిలో 720 గోకులాలు నిర్మాణాలు పూర్తి అయ్యాయని మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వీటిని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 118 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు మంజూరు చేయగా వీటిలో 84 కిలోమీటర్లు అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని మిగిలిన వాటిని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయటంతో పాటు కూలీల రోజువారీ వేతనాన్ని 300 వరకు ఇచ్చేందుకు పాటుపడాలన్నారు. ఈ విభాగం బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట వేయటంతోపాటు, పని వేళల్లో మార్పులు చేస్తూ కూలీలకు గిట్టుబాటు వేతనం అందించాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో పని క్షేత్రాలలో నీడ వరకు షెడ్లు ఏర్పాటు చేయాలని సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయడంతోపాటు ఆరోగ్య సురక్ష సేవలైన ప్రాథమిక చికిత్స మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వేతన మోనిటరింగ్ కమిటీతో పాటుగా మూడు అంచెల తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఉద్యోగులు అవినీతికి పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో బహుళ ప్రయోజనాలు ఓనగూరే విధంగా నరేగా అనుసంధానంతో వేతన కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ పనులు ప్రతిపాదిస్తూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. సేద్యపు నీటి కుంటల ద్వారా నీటి ఎద్దడి తగ్గటంతోపాటు, భూగర్భజలాలు బాగా పెరుగుతాయని, నీటి కుంటల్లో చేపలను పెంచటం వల్ల వివిధ ఉపయోగాలు ఉన్నాయన్నారు.పంట కుంటల ద్వారా అదనపు అదాయాన్ని పొందుతున్న రైతులను చూసిన ఇతర రైతులు సైతం తమ పొలాల్లో పంటకుంటలు తవ్వుకునేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నీటి కుంటల్లో చేపలు పెంచటం వల్ల, ఆ నీటిని పంట పొలాలకు అందించటం ద్వారా పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్తులో రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ ఈ పి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గౌడ. నాయి బ్రాహ్మణ భవనాల స్థలానికి

త్వరితగతిన అనుమతి ఇవ్వండి...

◆ బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, బిసి నేతలు

దెందులూరు మార్చి 21 నవభూమి :ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గంలోని గౌడ, శెట్టిబలిజ మరియు నాయీబ్రాహ్మణ కులాలకు భవనాలను ఏర్పాటు చేసుకోవడానికి ద్వారకాతిరుమలలో ఒక్కో సామాజిక వర్గానికి 50 సెంట్లు కేటాయింపు చేసేలా చర్యలు చేపట్టి ప్రభుత్వాన్ని కోరుతూ స్థలాలు కేటాయించారు. వాటికి సంబంధించిన ఫైల్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ నుంచి అనుమతులు కలెక్టర్ కార్యాలయంకు రావాల్సి ఉండగా వాటిని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారత గౌడ సంఘం అధ్యక్షుడు మరియు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషుతో కలిసి ద్వారకాతిరుమల మండల బిసి నేతలు మంత్రి సవితమ్మను ఈరోజు అమరావతి లోని మంత్రి వారి కార్యాలయంలో కలిసి విజ్ఞాపన చేశారు. ఈసందర్భంగా స్థలం ఎమ్మెల్యే వెంకట రాజు చొరవతో ఇప్పటికే కేటాయింపు జరిగింది అని దానికి చట్టబద్ధంగా పూర్తి హక్కులు వచ్చేలా ఎమ్మెల్యే ఇచ్చిన సిపర్సును వెంటనే పరిశీలించి జిల్లా కలెక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వాలి అని కోరారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే కలెక్టర్ కార్యాలయానికి లేఖ పంపించడం జరిగింది అని వీలైనంత త్వరలో దానికి అనుమతి వచ్చేలా కలెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది అని దాసరి శేషు తెలిపారు.ఈసందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో దశాబ్దాల ఈ సామాజిక వర్గాల కల నెరవేరబోతుంది అని దానికి ఎమ్మెల్యే వెంకట రాజుకు, మంత్రి సవితమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేశ్కు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో టిడిపి ముఖ్య నాయకులు బిసి నేతలు మిడతా రామకృష్ణ గౌడ్, రూపేష్ కుమార్, బొట్ల సాయి, మిడతా లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.ఈసందర్భంగా రూపేష్ కుమార్ మంత్రి సవితమ్మకు ద్వారకాతిరుమల తీర్థ ప్రసాదం అందజేశారు.

పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి

బాపట్ల - నవభూమి : పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.పల్లె పండుగ,పంట నీటి కుంటల నిర్మాణంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అమరావతి నుంచి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు.భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంట నీటి కుంటలు నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటి కుంటలు జూన్ నెల చివరిలోగా నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.కేవలం నిరుపేదలకు మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా పారదర్శకంగా పనులు కల్పించాలన్నారు.పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏడాదిలో ఒక లక్ష ఎకరాలకు పెరగాలన్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన మేరకు సిసి రోడ్లు, గోకులాలు నిర్మించాలని అధికారులకు సూచించారు.అనంతరం అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.బాపట్లలోని 276 గ్రామపంచాయతీలలో 4,000 పంట నీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ చెప్పారు.శనివారం అన్ని ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి పంట నీటి కుంటలు ఎంతో ఉపయుక్తం అవుతాయన్నారు.పంట నీటి కుంటల పక్కనే కూరగాయల సాగు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ విషయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంట నీటి కుంటల నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.ఇప్పటికే అధికారికంగా 1,524 పంట నీటి కుంటలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయన్నారు.తక్షణమే అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి ఏప్రిల్ 8వ తేదీ నాటికి 92శాతం పూర్తి చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా 878 గోకులాల షెడ్లు మంజూరు కాగా,ప్రస్తుతం 551 గోకులాల షెడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.పల్లె పండుగ కార్యక్రమం కింద 881 సిసి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల ద్వారా 157.5 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.103.1 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారులు లక్ష్యం మేరకు ఏప్రిల్ 15వ తేదీ లాగా పూర్తి చేయాలని ఆదేశించారు.పూర్తిచేసిన సిసి రోడ్లన్నిటిని ఉగాది పండుగ రోజు ప్రారంభించాలన్నారు.పనులలో జాప్యం ఉండరాదని పలు సూచనలు చేశారు.241 అంగన్వాడి కేంద్రాల భవనాలకు చిన్న చిన్న మరమ్మతు పనులు చేపించాలని పిఆర్ ఇంజినీర్లను ఆదేశించారు.మరమ్మతులతో పాటు పెయింటింగ్ పనులు చేయించాలన్నారు.ఉపాధి హామీ పథకం పనులలో దొంగ మస్టర్లు వేయడం వంటివి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ,నిఘా మరింత పెరగాలన్నారు.అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధి హామీ పథకం కూలీలతో పనులు చేయించరాదన్నారు.వడ దెబ్బ తగలకుండా పని ప్రదేశాలలో షెడ్లు వేయించాలని, తాగనీటి సౌకర్యం కల్పించాలని,ప్రథమ చికిత్స కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా తాగునీటి చెరువులు,యంత్రాల చిన్న చిన్న మరమ్మతు పనులు,బోర్ల మరమ్మతు పనులు పంచాయతీ నిధులతో చేపట్టాలన్నారు.జిల్లా వ్యాప్తంగా పెండిరగ్‌లో ఉన్న 12,500 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.అర్హులైన లబ్ధిదారుల గృహాలన్నింటిలో వ్యక్తిగత మరుగుదొడ్లను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో నిర్మించాలన్నారు.రహదారుల వెంట చెత్త కనపడితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలన్నారు.ప్రతి ఇంటి నుంచే తడి,పొడి చెత్త వేరుపరచడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాల్సిన బాధ్యత గ్రీన్ అంబాసిడర్‌లపై ఉందన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.పింఛన్ పంపిణీలో ఐవిఆర్ఎస్ విధానం ద్వారా 1,125 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయని కలెక్టర్ చెప్పారు.ఫిర్యాదులిచ్చిన వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులపై విచారించాలని ఆదేశించారు.ఇందుకోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామన్నారు.ప్రజల సంతృప్తి స్థాయి పెరగడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు.సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలు ఈనెల 31తో పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ బీ-పడాయి బిపై అంగన్ వాడి వర్కర్లకు శిక్షణ

పలు అంశాలపై అంగన్ వాడీలకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వీరగోవిందమ్మ, అఖిలప్రియ

కౌతాళం, మార్చి21(నవభూమి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ బి పడాయిబి కార్యక్రమంలో భాగంగా రెండోరోజు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వీరగోవిందమ్మ, అఖిలప్రియ అంగన్ వాడి వర్కర్లకు కౌతాళంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పలు అంశాలపై అంగన్ వాడి వర్కర్లకు అవగాహన కల్పించారు. ప్రధానంగా అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే జీరో నుండి మూడు సంవత్సరాలు లోపు పిల్లలకు నవ చేతన కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పోషణ గూర్చి అవగాహన కల్పించాలని, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆదర్శ శీల కార్యక్రమం క్రింద వారికి ఆటపాటలతో కూడిన విద్యను నేర్పించాలన్నారు. వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన బాధ్యత అంగన్ వాడి వర్కర్లపై ఉందన్నారు. పిల్లలు శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎదగడానికి అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు అలాగే స్కూలుకు వెళ్లేందుకు సిద్ధం చేసేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్ వాడి కేంద్రాలపై ఉన్నదన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్లు పాల్గొన్నారు.

ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

నెల్లూరు,మార్చి 21,(నవభూమి)::చిన్న మధ్య తరగతి పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.మండలానికో ఎంఎస్ ఎంఈపార్క్ కోసం స్థల సేకరణ,పరిశ్రమలు ఏర్పాటు కోసం కావాల్సిన మౌలిక వసతులు కోవూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దారులు,జిల్లా పరిశ్రమల శాఖా అధికారులతో నెల్లూరు నగరంలోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మండలాల వారీగా ప్రభుత్వ భూముల లభ్యత గురించి ఆరా తీశారు. జాతీయ రహదారికి మూడు కిలో మీటర్ల పరిధిలో కనీసం 10ఎకరాల నుంచి 100ఎకరాల వరకు భూసేకరణ చేసేలా తహసీల్దారులకు సూచించారు.గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం,కోవూరు,విడవలూరు తహసీల్దారులతో పాటు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల - నవభూమి : పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.శుక్రవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతుకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వీక్షించారు.అనంతరం పోలీస్ సిబ్బందికి ఉన్న శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ నిర్వహించే విధులలో ప్రిజనర్ ఎస్కార్ట్ విధులు కీలకమైనవన్నారు.ఎస్కార్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.విధులలో నిర్లక్ష్యం వ్యవహరించినా,ప్రలోభాలకు లోన్కైన ఉపేక్షించబోమని హెచ్చరించారు.పోలీస్ శాఖ ప్రతిష్ట భంగం వాటిల్లే విధంగా సిబ్బంది వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.క్రమశిక్షణ అనేది పోలీస్ శాఖకు పునాది రాయి లాంటిదన్నారు.పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూపై అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణ క్లిష్టతరమైనదని,అంతే భాధ్యతాయుతమైనదని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.విధినిర్వహణలో శాఖ పరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఎంత కాలంగా పెండిరగ్లో ఉన్న పలు సమస్యలను సిబ్బంది తెలియపరచగా వెంటనే ప్రతి సమస్య గురించి కూలంకషంగా చర్చించి సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి విజయసారది,ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్,

పలు వార్డులలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్

బాపట్ల – నవభూమి : పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో శుక్రవారం తెల్లవారుజాము నుండే మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు.కలెక్టరేట్ రోడ్డులో పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు.చీలురోడ్డు వద్ద రహదారికి ఇరువైపులా గల పారిశుధ్యాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారులలో ఎక్కడ కూడాను చెత్త నిలువలు లేకుండా చూడాలన్నారు.వార్డులలో డోర్ టు డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు.పారిశుధ్యం విషయం పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.అనంతరం వార్డులలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీల పూడిక తీత పనులను పిల్లలమర్రివారి వీధిలో పరిశీలించారు.ఈ ప్రత్యేక పూడిక తీత పనులను పట్టణం మొత్తం చేపట్టేలా పనులను వేగవంతం చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.అక్బర్ పేటలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు.పాఠశాలలో గల పారిశుద్ధ్యాన్ని,వంటశాలలను పరిశీలించారు. సూర్యలంక రోడ్‌లోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ బయట పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం చెంగళ్ రాయుడు తోట స్మశాన వాటికను పరిశీలించారు.ఈస్టర్ పర్వదినం సమీపిస్తున్నందున స్మశాన పరిసరాలను బాగు చేయాలని ఐదు గ్రామాల పెద్దలు కమిషనర్‌ని కోరారు.వెంటనే స్మశాన పరిసరాలను బాగు చేయాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణ,డి.శ్రీనివాసరావు,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

బాపట్లకి రైల్వేగూడ్స్ వ్యాగన్ రావడం అభివృద్ధికి తొలి మెట్టు

బాపట్ల–నవభూమి :బాపట్ల రైల్వేస్టేషన్‌లో గూడ్స్ వ్యాగన్ ఎగుమతులు,దిగుమతులు రవాణాను గుంటూరు డివిజన్ రైల్వే ప్రయాణికుల కమిటి మెంబెర్ పఠాన్ రాజేష్ టిడిపి పార్టీ నాయకులుతో కలిసి పరిశీలించారు.బాపట్ల ఎంపి లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్లలో రైల్వే గూడ్స్ రవాణా కోసం రైల్వే శాఖ వారితో మాట్లాడి అనుమతులు జారీ చేయించడం హర్షించదగ్గ విషయం అన్నారు.రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం చీరాల వాడరేవు పోర్ట్ అభివృద్ధి కోసం బాపట్ల రేపల్లెకు సరికొత్త రైల్వే లైన్‌ను ఎంపీ ద్వారానే సాధ్యమైందన్నారు.రైల్వేకు నష్టం లేకుండా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బెంగళూరు అమృత్సర్,పాట్న బెంగళూరు ,ఢిల్లీ బెంగళూరు,చార్మినార్ జనశతాబ్ది కోరారని త్వరలోనే ఈ రైళ్లన్నీ బాపట్ల స్టేషన్లో నిలుపుదలకు సౌకర్యం కల్పిస్తారన్నారు.ఇంతటి సమర్ధుడు అయిన నాయకుడికి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నక్క ప్రకాష్,గవిని ప్రసాద్,జ్యోతి ప్రసాద్,నర్రాకొండలు,బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకూడదు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే...శివారు ప్రాంతాలకు సైతం తాగునీరు అందించాలి...

గుడివాడ మార్చి 21: ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదని... ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, ఎమ్మెల్యే రాము పలు అంశాలపై మాట్లాడారు. త్రాగునీరు, శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదని రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు.

మసీదులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ కూలర్ల వితరణ

ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు,మార్చి 21,(నవభూమి)::పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గ పరిధిలోని మసీదులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 60 వాటర్ కూలర్లు అందచేశారు.ఈ సందర్భముగా ఆమె నియోజకవర్గ ముస్లిం ప్రజానీకానికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపవాస దీక్ష వున్న వారికి చల్లటి నీరు అందివ్వాలన్న లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో మసీదులకు వాటర్ కూలర్లు అందిస్తున్నట్టు తెలిపారు.పవిత్ర రంజాన్ సందర్భంగా భక్తి శ్రద్ధలతో వుండాలని ఆమె కోరారు.ఈర్షా ద్వేషాలకు దూరంగా శాంతి, సహనం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు పరోపకారం,పరమత సహనం పాటించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్మన్ మోర్ల సుప్రజ,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి,పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి,బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మైనారిటి నాయకులు ఇంతియాజ్,జమీర్, జహంగీర్,ఫిరోజ్,పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

ఇక సీట్లు కదులుతాయ్!

శ్రీకాకుళం–నవభూమి :జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో ప్రతిఏటా రూ.వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతుంటాయి. కేంద్రం, రాష్ట్రం మంజూరు చేసే నిధులను ఈ విభాగం ఖర్చు చేస్తుంటుంది. అయితే ఇందులో రెగ్యులర్ ఉద్యోగులు కొద్దిమందే. మిగిలిన వారందరూ.. ఎఫ్‌టీఈ (ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయ్) కింద పనిచేస్తున్న వారు. ఎఫ్‌టీఈలో ఏపీవో, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉంటారు. వీరు ప్రతి మండలంలోనూ ఉంటారు. చాలామంది ఎఫ్‌టీఈలు ఏళ్లతరబడిగా ఒకేచోట పనిచేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా వారి స్థానాలను మాత్రం పదిలం చేసుకుంటున్నారు. గతంలో బదిలీలు అక్కడక్కడ జరిగినా.. వీరు తమ సీట్లను పదిలం చేసుకున్నారు.

గృహ నిర్మాణశాఖ అధికారులు

పేదవాడికి భరోసా కల్పించాలి

◆ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్

దెందులూరు మార్చ్ 21 నవభూమి :సిఫార్సులు, హెూదాలు, వత్తిళ్లు కాదు కేవలం అతని పేదరికమే అర్హతగా తీసుకోండి – పూర్తి పారదర్శకంగా అర్హుల జాబితా నమోదు చేయండి – పేదవాడికి భరోసా కల్పించండి": గృహ నిర్మాణ శాఖా అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గ దుగ్గిరాల కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.దెందులూరు నియోజకవర్గంలో పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసే లక్ష్యంతో అర్హులైన లబ్ధిదారుల వివరాల సేకరణ ముమ్మరంగా జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్.తెలిపారు.దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రజలనుంచి స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో పాటు గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన పేదవారి వివరాలను నమోదు చేసే క్రమంలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలు నమోదు చేయించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. గత వైసిపి అక్రమాల ప్రభుత్వంలో లాగా ఇల్లు ఉన్న వాడికే మళ్ళీ తిరిగి ఇల్లు కేటాయించడం, నిర్మాణాలు అయిపోయిన ఇళ్ల ముందు ఫోటోలు దింపి వాళ్ళ ఖాతాల్లో మళ్ళీ డబ్బులు జమ చేయడం వంటి అక్రమాలు చేసి, నిజమైన పేదవాడికి వైసిపి ప్రభుత్వం ఎంతో అన్యాయం చేసిందని, అయితే కూటమి ప్రభుత్వంలో అటువంటి అక్రమాలకు ఎలాంటి తావు ఇవ్వకుండా, పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పేదవాడికి ఉన్న ఆ పేదరికాన్నే పరిగణలోకి తీసుకోవాలి తప్ప ఎటువంటి వత్తిళ్లు పట్టించుకోనక్కర్లేదని ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలి

బాపట్ల – నవభూమి : పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు చేయవలసిన,చేయకూడని పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు తెలిపారు.వడగాల్పులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు.మార్చి మాసం నుండి జూన్ మాసం వరకు జిల్లాలో ఎండ తీవ్రత,వడగాల్పులు ఎక్కువగా ఉండే ప్రమాదం ఉన్నదని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రజలు ఎండలో తిరగకుండా చల్లటి ప్రదేశంలో ఉండాలన్నారు.ఎండలోకి వచ్చేటప్పుడు టోపీలు గాని,గొడుగులు గాని వాడాలన్నారు.కాటన్ దుస్తులను ధరించాలని తెలిపారు.తెల్ల రంగు బట్టలను ఎక్కువగా వాడాలన్నారు. బయట పనులను ఉదయం గాని లేక సాయంత్రం గాని చూసుకోవాలని తెలిపారు.ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నీళ్లు,మజ్జిగ,గ్లూకోజ్‌లను ఎక్కువగా తీసుకోవాలన్నారు.గదులలోకి వేడి ఎక్కువగా రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇంట్లో ఎవరికైనా ఒళ్ళు వెచ్చబడినట్లైతే వెంటనే డాక్టర్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అశ్రద్ధ వహించరాదన్నారు.ఇంట్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ విషయాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రతి మండల కేంద్రాలలో 4 చలివేంద్రాల చొప్పున ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.బస్టాండ్, రైల్వే స్టేషన్లు,ఆటో స్టాండ్లు,పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.బస్టాప్,పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు,షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు.వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో తుడవాలని,తదుపరి పండ్ల రసాలు,మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలల వద్ద, సచివాలయ కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని,ముఖ్యంగా ఆస్పత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన వైద్యాధికారులకు ఆదేశించారు.వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.108,104 వాహనాలను అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పిహెచ్‌సి, సిఎస్‌సి కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.వేసవిలో నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని పాఠశాల పిల్లలకు, పిల్లల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు కరపత్రాలు,ఫ్లెక్సీల ద్వారా వేసవికాలంలో వడదెబ్బ నివారణకు చేయాల్సిన పనులు, చేయకూడని పనులను తెలుపుతూ,బస్టాండ్‌ల వద్ద,రోడ్ల కూడళ్ళ వద్ద,రైల్వేస్టేషన్లో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలపై ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మున్సిపల్ అధికారులు ఫోన్ మెసేజీల ద్వారా ప్రజలకు సమాచారాన్ని అందజేయాలన్నారు.లేబర్ పనులు చేసేవారు మధ్యాహ్నం 12 గంటల లోపు పూర్తి చేసుకోవాలని,తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాత పనులు చేసుకోవాలని ఆయన తెలిపారు. అగ్నిమాపక వాహనాలలో ఎల్లప్పుడూ నీళ్లు నింపుకొని సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారులకు ఆయన తెలిపారు.వేసవి కాలంలో చిన్న పిల్లలను,గర్భవతులను,వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

◆ చీరాలకు చేరుకున్న సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ ◆ దేశంలోని అన్ని సముద్ర తీర ప్రాంతాలను కలుపుతూ సైకిల్ ర్యాలీ

బాపట్ల – నవభూమి : యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ కలకత్తా నుండి కన్యాకుమారి వరకు జరుగుతున్న సిఐఎస్ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శుక్రవారం బాపట్ల జిల్లాలో ప్రవేశించి జాతీయ రహదారి 216 మార్గంలో పెనుమూడి వారధి నుండి చీరాల వరకు జరిగినది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడిఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించి దారి పొడవున తగిన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి,తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందని,ఈ నెల 10న సిఐఎస్ఎఫ్ రైసింగ్ డేని పురస్కరించుకొని సముద్రతీర ప్రాంతమైన కలకత్తా నుండి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత,భేటీ బచావో బేటి పడావో,ఫిట్ ఇండియా,శుభ్రత పరిశుభ్రత,యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం జిల్లాలో ప్రవేశించడం జరిగిందని,వీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా డిఆర్ఓ గంగాధర్ గౌడ్,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు తెలిపారు.విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ ద్వివానంద్ మాట్లాడుతూ ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్నామని మొత్తం 85 మంది సభ్యులలో 8 మంది మహిళలు కూడా ఉన్నారని శుక్రవారం బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు కూడా సాదరంగా ఆహ్వానం పలికారని పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాటు చేసినారని మేము చేస్తున్న కార్యక్రమంలో ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడికి ధన్యవాదాలు తెలిపారు.

ఫిట్స్‌తో పడిపోయిన 10వ తరగతి విద్యార్థిని హాస్పిటల్‌కి చేర్చిన ట్రాఫిక్ హెూమ్ గార్డ్ కోటేశ్వరరావు

గుడివాడ పట్టణం మార్చి21:– గుడివాడ త్రివేణి స్కూల్ లో పదోవ తరగతి పరీక్ష రాసి వస్తుండగా అరవ పేటకు చెందిన యువకుడు వికాస్ ఫీట్స్ వచ్చి తండ్రి నడుపుతున్న ద్విచక్రవాహనంపై నుండి పడిపోయాడు...గత కొంతకాలంగా పొంగు చూపి బాధ పడుతూ తప్పని సరై 10వ తరగతి పరీక్షలు రాస్తున్నాడు..ఈ రోజు ఉదయం నుండి ఎం తినక పోవడం అకస్మాత్తుగా వాహనం మీద నుండి పడిపోయాయాడు, ఏ జి కే స్కూల్ వద్ద విధి నిర్వహణ లో ఉన్న హెూమ్ గార్డ్ కోటేశ్వరరావు హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు..కంగారు పడుతున్న వికాస్ తండ్రికి హెూమ్ గార్డ్ కోటేశ్వరరావు ధైర్యని ఇచ్చారు.

బూత్ స్థాయి అధికారులతో సమీక్ష

సీతారామపురం మార్చి 21 (నవభూమి) : సీతారామపురం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో బూత్ స్థాయి అధికారులతో తాసిల్దార్ పీవీ కృష్ణారెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని అన్నారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో బూతు లెవల్ అధికారుల పాత్ర కీలకమైంది అన్నారు. మరణించిన వారి ఓట్లను గుర్తించి తొలగించాలన్నారు. ఫారం 8,సవరణలు, చిరునామా మార్పులు, ఏవైనా ఉంటే గుర్తించాలని ఆయన కోరారు.

పెద్దపంజాణి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు - పోషన్ బి - పడాయ్ బి ట్రైనింగ్

పెద్దపంజాణి నవభూమి న్యూస్ మార్చి 21 :శుక్రవారం ముత్తుకూరు హై స్కూల్‌లో పెద్దపంజాణి మండలంలోని 40 మంది అంగన్వాడీ కార్యకర్తలకు – పోషన్ బి – పడాయ్ బి ట్రైనింగ్ రెండవ రోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 0 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు నవచేతన,3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అదార్శిల గురించి శిక్షణ ఇవ్వడం మరియు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు సరైన పద్ధతి లో కొలచి వారి పోషణ స్థాయిని గుర్తించి,పోషకాహారలోపం లో వున్న పిల్లల తల్లితండ్రులకు సిడిపిఓ ఇందిరా ప్రియదర్శని గారి ఆధ్వర్యం లో సూపర్వైజర్లు శారద, లత శిక్షణ ఇవ్వడం జరిగింది గృహసందర్శన కార్యక్రమంలో సూచనలు, సలహాలు ఇచ్చి పిల్లల పోషణ స్థాయిని మెరుగు పరచడానికి అంగన్వాడీ కార్యర్తలకు వివరించడం జరిగినది ..

నిఘా ఏమైంది?

రణస్థలం–నవభూమి :పారిశ్రామికవాడ పైడిభీమవరంపై నిఘా ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ సుమారు 30 పరిశ్రమలు ఉన్నాయి. బయో, ఫార్మా పరిశ్రమలు అధికం. ఇక్కడ వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. అదే సమయంలో కోట్లాది రూపాయల ఉత్పత్తులు, రహస్య పరిశోధనలకు సంబంధించి నివేదికలు ఉంటాయి. కానీ వాటిపై నిఘా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రెడ్డీస్ ల్యాబ్‌లో షుగర్ టైప్–2కు సంబంధించి ఔషధాన్ని తయారుచేసే క్రమంలో కోట్లాది రూపాయలతో ప్రయోగాలు చేశారు. అలా తయారుచేసిన ఫౌడర్ మూడు వారాల కిందట చోరీకి గురైంది. కాగా దీనికి కారకులు ఎవరనేది ఇంతవరకూ తెలియలేదంటే పారిశ్రామిక వాడలో నిఘా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆయా ప్రాంతంలో సీసీ కెమేరాల నిఘా ఉండి, ఆ ఫుటేజ్ పరిశీలిస్తే సమస్య కొలిక్కివచ్చేది. అయితే దీనిపై పోలీస్ దర్యాప్తు కొనసాగుతోంది. రెడ్డీస్ ల్యాబ్ యాజమాన్యం ఈ ముడిసరుకు చోరీతో సంస్థ వ్యాపార లావాదేవీలకు ఎటువంటి నష్టం లేదని ప్రకటించింది.